నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్
శనివారం
17,ఏప్రిల్ 2025

# కాళేశ్వరంలో పుష్కర శోభ - భక్తులతో ఆలయాలు కిటకిట

**కాటారం,మే 16 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలు రెండో రోజు ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ముఖ్యంగా కాళేశ్వరంలో భక్తుల సందడి నెలకొంది.ఇక్కడ గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు.మొదటి రోజు సుమారుగా లక్ష మందికి పైగా భక్తులు పుష్కర స్నానాలు చేసినట్లు అధికారులు తెలిపారు.రెండవ రోజు కాళేశ్వారానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది.భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరంలో కుంభమేళా ను తలపించేలా టెంట్ సిటీని ఏర్పాటు చేశారు. భక్తులు నదిలో స్నానాలు ఆచరించడానికి ప్రత్యేక ఘాట్‌లను సిద్ధం చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలోని ఆలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి.భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోంది. తాగునీరు,వైద్య సదుపాయం,పారిశుద్ధ్యం వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రానున్న రోజుల్లో కూడా భక్తుల తాకిడి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.పుష్కరాలు ప్రశాంతంగా



జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. భక్తులు కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో పుష్కరాల్లో పాల్గొంటున్నారు.

## దేశవ్యాప్త జూలై 9న సార్వత్రిక సమ్మె

### సిఐటియు గౌతంరెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, మే 16:-** ఈనెల 20న జరగాల్సిన కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా వేసినట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి తెలిపారు శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక సంఘాలు వాయిదా వేసినట్టు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను ముమ్మరంగా అమలు చేస్తుందని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని చెప్పారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ల కొత్తగా అమలు అవుతున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలన్నారు. దేశంలో ఉన్న క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జులై 9 కి సమ్మెను వాయిదా వేశారని తెలిపారు. సమ్మె విషయంపై సంఘటిత అసంఘటిత రంగ కార్మికులలో విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు కోడిరెక్క మల్లయ్య, గుణగంటి రామచంద్రు, బొచ్చు కోటిరెడ్డి, తేలుకుంట్ల పాపిరెడ్డి, భాష పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి

### అందాల పోటీదారుల కాళ్ళు కడిగి తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారు

### మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన, సిపిఐ నేత బంటు




**మిర్యాలగూడ నవభూమి, మే 16:-** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అఖిల భారత మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఉస్తేల సృజన కోరారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ మహాసభలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను భేషరతుగా అమలు చేయాలని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో విఫలమైందని వారన్నారు నేటికీ దేశంలో మహిళల మీద అఘాయిత్యాలు జరుగుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుంది తప్ప అరికట్టాలని ఆలోచన చేయకపోవడం చాలా విడ్డూరమని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీల పేరుతో సుందరాంగులందరిని పిలిపించి తెలంగాణ వంటకాలు, తెలంగాణలో ఉన్న పుణ్యక్షేత్రాలను తెలంగాణ కట్టు బొట్టు సాంప్రదాయాలను చూపించటం చాలా మంచిదని తెలంగాణ ఆడపడుచుల మనోభావాలు దెబ్బతినే విధంగా వరంగల్ లో తెలంగాణ ఆడపడుచులచే సుందరాంగుల కాళ్లు కడిగేయడం తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిన్నదని వారు విచారం వ్యక్తం చేశారు. మహాసభకు అధ్యక్షు వర్గంగా దాసర్ల దుర్గమ్మ వ్యవహరించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు ఎర్ర బోతు పద్మ, ఎస్కే షమీం, డి.శాంతి సిపిఐ మండల కార్యదర్శులు ఎండి.సయీద్, దిరావత్ లింగనాయక్, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్, ఎర్ర ప్రమీల, పోలేపల్లి మమత, లింగంపల్లి సైదమ్మ, కోటమ్మ, మచ్చ శైలజ, సైదమ్మ, రజియా, సుశీల, సీత, ఎస్.పద్మ పాల్గొన్నారు .

## క్రీడల ద్వారానే విద్యార్థులకు మానసిక ఉల్లాసం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 16 :**నిరంతరం విద్యార్థులు క్రీడలు ఆడడం ద్వారా వారికి ఎంతో మానసిక ఉల్లాసంగా ఉంటారని నా మాజీ సర్పంచ్ బండ కృష్ణ గౌడ్ అన్నారు.మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణంలో మాజీ ఐ ఆర్ ఎస్ ఆఫీసర్ చందా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్ కబడ్డీ సెటిల్ శిక్షణ కార్యక్రమాన్ని వారి ఆర్థిక సౌజన్యంతో నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా దాతల సౌకర్యంతో ఏర్పాటు చేసిన క్రీడా శిక్షణ శిబిరాన్ని లో చేరి శారీరకద్రడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా ఉండాలని ఆయన తెలిపారు. విద్యార్థులు వేసవిలో సెలవులను సద్వినియోగం చేసుకునే విధంగా శాంతి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్ర సుధాకర్ రెడ్డి గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థుల కోసం ఇలా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడం గొప్ప విషయం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రధానోపాధ్యాయులు గురునాథం, మాజీ ఎంపీటీసీ మొగిలి పాక యాదగిరి, నాయకులు చింతలరామకృష్ణ, గరిసె జంగయ్య, కోచ్ యూసఫ్ , అనురాగ్ కుమార్ , శ్రీహరి గ్రామస్తులు ఉడతల వాసుదేవ ,శెట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



### శాస్త్రవేత్తల సలహాలు,సూచనలతో

# రైతులు అధిక దిగుబడి సాధించాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్






**మిర్యాలగూడ నవభూమి మే 16:-** శాస్త్రవేత్తల సలహాలు సూచనలతో రైతులు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు తక్కువ, ఎక్కువ సేంద్రీయ ఎరువులు వాడి అధిక దిగుబడి సాధించేలా సాగు పద్ధతులు అవలంబించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి శంకర్ నాయక్ లు కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో త్రిపురారం మండలం కంపాసాగర్ గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, మిర్యాలగూడ మండలం జప్తివిరప్పగూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కార్యక్రమ విశిష్టతను రైతుల కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం, ప్రభుత్వం ద్వారా అందిస్తున్న కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంచి దిగుబడులు సాధించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కాలానుగుణంగా పంటల మార్పిడి జరగాలని వారన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో సలహాలు, సూచనలివ్వాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ పై విత్తనాలు అందిస్తుందన్నారు. కార్యక్రమ విశిష్టతను పెద్దలకు రైతులకు సాగునీటి సమర్థ వినియోగం తక్కువ యూరియా వాడకంపై ఇంచార్జ్ ఏడిఎ డి.సైదానాయక్ అవగాహన కల్పించారు. కంపసాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం హెడ్ డాక్టర్ లింగయ్య, కెవికె శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ ముఖ్యమైన విత్తనాలను లభ్యతను పంట కోతలలో విత్తనాలు కొనుగోలులో రసీదులను భద్రపరుచుట సమగ్ర పురుగు తెగుళ్ళ మందుల సద్వినియోగం చెట్లు నాటుట పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను రైతులకు తెలిపారు. నల్గొండ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి మిర్యాలగూడ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి నసీమా మెహ్రీన్ కూరగాయలు పళ్ళతోటలు పామాయిల్ సాగులో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, సహకారాలను వివరించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించాలని, అవసరం మేరకు రసాయనాలను వినియోగించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని,రసీదులను భద్రపరచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, సాగు నీటిని ఆదా చేయండన్నారు. భావితరాలకు అందించాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందండి. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడాలనే అంశాలకు రైతులకు వివరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి.సైదానాయక్, మత్స్య శాఖ అధికారి కిషోర్, ఆత్మ ఏటిఎం కృష్ణానాయక్, ఆత్మ మిర్యాలగూడ చైర్మన్ శ్రీనివాస్ రావు, తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ అధికారులు రామ్ బాబు, నరసింహ, అభ్యుదయ రైతులు వి.చలపతిరావు, ఎస్కే జిందా, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండి.షఫీ, రమేష్ లు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీల్లో లోడింగ్ పేరుతో వసూళ్లు

◆ అసారు (టిఎస్ఎండిసి) ఫోన్ లిఫ్ట్ చేయరు ◆ కలెక్టర్ సారు జర ఇసుక క్వారీ ఆగడాలను అరికట్టండి





**మంగపేట, మే 16(నవభూమి):**మంగపేట మండలంలో గంపోని గూడెం, మల్లూరు, వాడగూడెం ఇసుక క్వారీల్లో అక్రమ ఇసుకదందా యథేచ్ఛగా కొనసాగుతోంది.మండలం లో గిరిజన సొసైటీ, పట్టాభూముల పేరుతొ ఇసుక క్వారిల్లో లోడింగ్ పేరుతో వసూళ్లు మొదలు పెట్టారు.సోసైటి క్వారీల్లో మాత్రం రాత్రి, పగలు తేడా లేకుండా నది నుండి భారీ యంత్రాలతో బహిరంగంగా ఇసుకను స్టాక్ యార్డు కి తరలిస్తున్న అధికార యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తుంది అన్న విమర్శలు మాత్రం వస్తున్నాయి . ఇసుక దందాను కొనసాగిస్తున్న ఇసుక మాఫియా గురించి అడిగేవారు లేకపోవడంతో క్వారీలకు వచ్చే లారీల యజమానులు, డ్రైవర్ల నుంచి లోడింగ్ ఛార్జ్ ల పేరుతో ఒక్కో లారీకి 1600 రూపాయలు వసూలు చేస్తున్నట్లు యజమానులు, డ్రైవర్లు ఆరోపిస్తున్నారు.క్వారీల్లో అక్రమ ఇసుక దందా ను నియంత్రించెందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని ఎత్తేసారా లేక నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదాఅని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఫోన్ ఎత్తని టిఎస్ఎండిసి పిఓమండలంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఇసుక దందా పై ఏటూరునాగారం టిఎస్ఎండిసి పిఓ



తోట శ్రీధర్ ను సంప్రదించేందుకు ఎన్నిసార్లు ఫోన్‌లో ప్రయత్నించినా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు. ర్యాంపు లో ఉన్న టిఎస్ఎండిసి సిబ్బంది మాకు ఎలాంటి సంబంధం లేదు అన్నట్లు ప్రవర్తిస్తున్నారు.

కలెక్టర్ సారు జరా ఇసుక క్వారీలో ఆగడాలను అరికట్టండి మంగపేట మండలంలోని పలు ఇసుక క్వారీల్లో అక్రమ ఆగడాలు కొనసాగిస్తున్న కిందిస్థాయి అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అని ప్రజలు అనుకుంటున్నారు కావున కలెక్టర్ సారు ఇసుక కోరిలో జరుగుతున్న అక్రమాల గురించి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఇసుక లారీలు తరచూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తూ ట్రాఫిక్ సమస్యలకు గురవుతున్నారు కావున ఇలా ట్రాఫిక్ జామ్ కాకుండా లారీలను ఒక క్రమ పద్ధతిలో పంపివ్వడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా వాహనదారులు కోరుతున్నారు.

### సరస్వతి పుష్కరాలకు

# ప్రభుత్వం మంజూరు చేసిన 25 కోట్లు ఏమయ్యాయి...?

◆ విలేకరుల సమావేశంలో ప్రశ్నించిన బిజెపి నాయకులు







**కాటారం,మే 16 నవభూమి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామం లో సరస్వతి పుష్కరాల సందర్భంగా,కాళేశ్వరం అభివృద్ధి పనులలో లోపాలు,ప్రజల అసౌకర్యాల గురించి బీజేపీ నేతలు శుక్రవారం రోజున దేవాలయ ప్రాంగణంలో మాట్లాడుతూ ఈ రోజు కాళేశ్వరానికి ప్రభుత్వం 25 కోట్లు మంజూరు చేసినా కాని,పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నమాదిరిగా ఉన్నాయని ధ్వజమెత్తారు. ఉత్తరప్రదేశ్ ప్రయాగ రాజ్ తరహాలో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నాం అని గొప్పలు చెప్పుకోవడం వరకే అని పేర్కొన్నారు.ఇక్కడ చూస్తే చుట్టూ ఉన్న నాలుగు రాష్ట్రాల నుండి లక్షల్లో భక్తులు వస్తున్నారు కానీ వారికీ సరైన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యలేదని,పుష్కర గాట్ వద్ద భక్తులకు డ్రెసింగ్ రూమ్స్ కూడా సరిగా లేవని,మహిళలకు బట్టలు మార్చుకునే రూమ్ లు ఏర్పాటు చెయ్యాలని,విఐపి గాట్ లో మాత్రం సౌకర్యవంత మైన డ్రెస్సింగ్ రూమ్స్ ఏర్పాటు చేసుకున్నారని,అలాగే విఐపి గాట్ వద్ద వారికీ గుడారాలు ఏర్పాటు చేసుకున్నారని,కనీసం భక్తుల కు ఎండాకాలం దృష్ట్యా కొంత సేపు సేద తీరడానికి టెంట్లు కూడా వెయ్య లేదని,కనీసం త్రాగు నీరు కూడా లేని పరిస్థితి ఉందని,అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకే కా%శీ%ట్రాక్టులు ఇచ్చి పనులు చేపించారు అని అన్నారు.అలాగే పుష్కరాల ఏర్పాటులో ప్రభుత్వం విఫలం అయిందని,నిధులు ఫుల్,పనులు మాత్రం నిల్ అని,అలాగే మొన్న ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లలో మంత్రుల కాళ్ళ కింద సరస్వతి అమ్మవారి ఫ్లెక్సీని ఏర్పాటు చేసి సాక్షాత్తు అమ్మవారిని అవమానించారని,అలాగే మొన్న రామప్పకు ప్రపంచ అందాల పోటీలో పాల్గొనే ప్రపంచ సుందరీ మణులకు మన తెలంగాణ ఆడ పడుచులతో వారి కళ్ళను కడిగిచ్చి మన అడబిడ్డలను అవమాన పరచారని దానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోని,మన యావత్ తెలంగాణ ఆడ బిడ్డ లందరికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.అలాగే కలెక్టర్, కాళేశ్వరం ఈఓ లను కలిసి భక్తులకు సరియైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డీ,బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రుపట్ల కీర్తి రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డీ,బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్,పాగే రంజిత్ కుమార్, పూర్ణ చందర్,శ్రీకాంత్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీధర్,మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డీ, బొల్లం కిషన్,బీజేపీ నాయకులు శ్రీనివాస్, ఐలయ్య,రవి,శంకర్,వెంకటేష్,పూర్ణ చెందర్, రాంరెడ్డి,ప్రశాంత్ ,శ్రీకాంత్,రాజు,రాకేష్,శేఖర్,సంతోష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడిస్ ఈజిప్టె దోమ కాటు పెను ప్రమాదం

**టేకులపల్లి మే 16 నవభూమి ప్రతినిధి:** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిల్వ ఉన్న మంచినీటిలో వృద్ధిచెంది పెరిగే ఈ ఏడిస్ దోమ డెంగ్యూ వైరస్ ఉన్న వ్యక్తులను కుట్టి, ఆరోగ్యవంతులను కుట్టడం ద్వారా ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి త్వరగా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు తీవ్రమైన తలనొప్పి, అధిక జ్వరం, కండరాలు కీళ్ల నొప్పులు, కంటి వెనకాల నొప్పి, వాంతులు, వికారం, నీరసం, చర్మంపై దద్దుర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంటూ పై లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ కొరకు చేసే ఎలిసా పరీక్ష చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే ఆలస్యం చేయకుండా చికిత్స తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దోమ పెరగడానికి అవకాశం ఉన్న ఇంటి లోపల మరియు ఇంటి చుట్టూ ఉన్న నీటి నిల్వలు నిరంతరం తొలగించాలని, ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గ్రామాలలో ఉన్న మురికి కాల్వల్లో చెత్తాచెదారం వేయడం ద్వారా నీటి నిల్వలు పెరిగి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని, ఈ



వ్యాధిపై ఇంటిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి దోమ తెరలు వాడడం, దోమ రసాయనాలను వాడడం, కిటికీలకు తలుపులకు దోమ జాలీలను అమర్చుకోవడం, నిండుగా బట్టలు ధరించడం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, కౌసల్య సింగ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, అమూల్య, హారిక, ఇంద్రజ, నాగలక్ష్మి, ఫార్మసీ ఆఫీసర్ శశికళ, కిరణ్ కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, గంటా శ్రీనివాస్, అరుణకుమారి, ధనసరి రాంబాబు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీ తండాలో విద్యుత్ తీగలు తెగి నాలుగు గేదెల మృతి



**సూర్యాపేట-నవభూమి :**సూర్యాపేట మండలం లక్ష్మితండాలో విద్యుత్ వైర్లు తెగిపడి నాలుగు గేదెలు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గత నెల పైగా విద్యుత్ తీగలు తెగి కింద ఉన్నాయి అని అనేక సార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి ఫలితం లేకుండా పోయిందనీ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు..ఫలితంగా విద్యుత్ తీగలు నేలపై పడిపోవడంతో లోనవత్ బుల్లి, లోనావత్ నీల కు చెందిన నాలుగు గేదెలు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి.ఈ ఘటనపై బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ... విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు. మృతి చెందిన గేదెల విలువ రూ.2,70, 000 పైగా ఉంటుందని కన్నీటి పర్వతమయ్యారు. ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా శ్రీసాయిదత్త ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ నవభూమి మే 16:-** మిర్యాలగూడ పట్టణం రైల్వేకాలనీలో శ్రీసాయిదత్త ఆశ్రమంలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున శ్రీనాగ సాయి, దత్తాత్రేయ విగ్రహాలకు పంచామృత అభిషేకములు జరిపి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి పల్లకి సేవలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య జానకి రాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, సీత, శారద, కళ్యాణి, భవాని, సుకన్య పాల్గొన్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## రహదారిపై అక్రమ నిర్మాణాన్ని ఆపాలని కమీషనర్‌కు ఫిర్యాదు



**మిర్యాలగూడ నవభూమి మే 17:-**మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడలో సిమెంటు రహదారిని ఆక్రమించి మారం శ్రీనివాస్ అనే వ్యక్తి గదులు నిర్మిస్తున్నారని వీటిని అడ్డుకోవాలని కోరుతూ స్థానికులు పురపాలక కమిషనర్ యూసఫ్ కు ఫిర్యాదు చేశారు. స్థానికుడు జె.శ్రీరామ్మోహన్రావు మాట్లాడుతూ ఏళ్ల తరబడి వినియోగించిన సిమెంటు రహదారిని ఆక్రమించి నిర్మాణం చేపడుతుండగా స్థానికంగా నడిచి వెళ్లే వారికి వాహనాల వారికి ఇబ్బంది కలుగుతుందన్నారు. గతంలో తమ ఫిర్యాదు చేయడంతో కొంతకాలం నిర్మాణం ఆపేశారని, మళ్లీ నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు జోక్యం చేసుకొని నిర్మాణం నిలిపివేయాలని కోరారు. దీని విషయంలో తాము జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఫిర్యాదు చేసినవారిలో గుండా రమేష్, వెంకటమ్మ మదన్ దుర్గయ్య రాంబాబు లక్ష్మి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, పుష్పలత కస్తూరమ్మ ఉన్నారు.

## కాళేశ్వర దేవస్థాన పాలక మండలిలో యాదవులకు అవకాశం కల్పించాలి

### అఖిల భారత యాదవ సంఘం కాటారం మండల అధ్యక్షులు తొట్ల శ్రీశైలం యాదవ్



**కాటారం,మే 16 నవభూమి ప్రతినిధి:**అఖిల భారత యాదవ సంఘం కాటారం మండల శాఖ అడాక్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తోట్ల శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన శుక్రవారం రోజున ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా,భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా అదే విధంగా మంథని నియోజకవర్గ పరిధిలో యాదవుల జనాభా అధికంగా ఉన్నప్పటికీ యాదవులు కులవృత్తి చేసుకునే గొర్ల కాపర్లు గా మాత్రమే మిగిలి పోతున్నారని అన్నాడు.అభివృద్ధికి,సంక్షేమానికి దూరం అవుతున్నారనీ అలాగే విద్య ఉపాధి అవకాశాల తో పాటు ఆర్థిక పరంగా రాజకీయ పరంగా వెనుక బాటు కు గురవుతున్నారని జనాభా ప్రాతిపదికను రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కూడా సరిగా వినియోగించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఎక్కువ దేవాలయాలు యాదవుల కుల దైవాలు గా ఉన్నప్పటికీ యాదవులకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని యాదవులలో అనేక మంది విద్యావంతులు ఉన్నారని వారికి సరి అయిన అవకాశాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇది వరకు యాదవులకు ఇచ్చిన హామీనీ దృష్టిలో పెట్టుకొని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన పాలక మండలిలో యాదవులకు డైరెక్టర్ల అవకాశం కల్పించి యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి దోహద పడాలని విజ్ఞప్తి చేశారు.



# మైనారిటీ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

◆ **జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విక్రమ్ కుమార్**

**జనగామ నవభూమి ప్రతినిధి మే 16** జిల్లాలోని ముస్లిం మైనార్టీలు ప్రభుత్వం అందజేస్తున్నసంక్షేమఫలాలనుసద్వినియోగ%శీ% చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విక్రమ్ కుమార్ అన్నారు. ఐదవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని జామియా మసీదులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ గురుకులాల్లో ఉచిత మైన నాణ్యవిద్యతోపాటు టెక్ట్ బుక్స్, నోట్ బుక్స్ ,పౌష్టికాహారం వసతి అంద జేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ నిరంతర పర్యవేక్షణతొ కార్పొరేట్ స్థాయిలో దీటుగా విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధించిందన్నారు.జిల్లాలోని ముస్లిం సోదరులందరూ తమ పిల్లలను మైనారిటీ విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందాలన్నారు. ఈవిషయంలో మైనార్టీ మతపెద్దలు , నాయకులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబుస్కూల్ ప్రిన్సిపాల్ కే.కుమారస్వామి అధ్యాపకులు సల్మాన్ , సిబ్బంది సిద్ధులు, ఫసి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మల్లూరు బ్రహ్మోత్సవాలు





**మంగపేట, 16(నవభూమి ):**శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 8గంటలకు చతుస్థనార్చన, ఉదయం 9గంటలకు ఉత్సవ మూర్తులకు అభిషేకం,ఉదయం 10గంటలకు చక్రస్నానం.సుదర్శన నారసింహ హవనం సాయంత్రం 5గంటలకు మహాపూర్ణాహుతి, నాగవెల్లి,ద్వాదశ ఆరాధనలు, పుష్పయగం, నివేదన. మహాకుంభప్రోక్షణ,తీర్థగోష్ఠి,ప్రసాదం వినియోగం,భద్రాచలం సీతా రామ చంద్ర స్వామి వారి దేవస్థానం అర్చక బృందంచేనిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి శ్రావణపు సత్యనారాయణ,ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ బాబు, కమిటీ సభ్యులు దేవస్థానం అర్చకులు సిబ్బంది, అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి ఎంపీపీఎస్ పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ , ఘనంగా బడిబాట కార్యక్రమం




**మహబూబాబాద్ టౌన్/ ఇనుగుర్తి, మే 16, నవభూమి ప్రతినిధి:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్), ఇనుగుర్తిలో శుక్రవారం పేరెంట్ టీచర్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ లక్ష్యంతో, గ్రామంలో వివిధ ప్రాంతాల్లో తిరిగి తల్లిదండ్రులను కలిసి, వారి పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ప్రోత్సహించారు. ఈ పిలుపుకు సానుకూలంగా స్పందించిన కొందరు తల్లిదండ్రులు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న తమ పిల్లలను వెంటనే ఈ పాఠశాలలో చేర్పించారు. ఫలితంగా, ఐదుగురు విద్యార్థులు కొత్తగా చేరారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.వీరన్న మాట్లాడుతూ,మా పాఠశాల నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సమర్థవంతమైన బోధన విధానాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు వంటి విద్యా సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలు ప్రగతిశీల విద్యకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా వారి భవిష్యత్తును బలోపేతం చేయవచ్చని ఈ రోజు ఐదుగురు విద్యార్థులు మా పాఠశాలలో చేరడం ఆనందదాయకమన్నారు, తల్లిదండ్రుల సహకారం, విశ్వాసానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు చేరే అవకాశముందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వీరన్న, ఉపాధ్యాయులు ఎం.వేంకటేశ్వర చారి, సారంగపాణి, రేవతి, వైడూర్యం, డి.యాకన్న పాల్గొని తల్లిదండ్రులతో చర్చించారు.ఈ కార్యక్రమం గ్రామంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని పెంచడంలో కీలకమైన ఒక అడుగుగా నిలిచింది.

## జిల్లా కలెక్టర్ మాకుటుంబాన్ని రక్షించి ఆదుకోగలరు

**దర్దేపల్లి గ్రామ ఎస్సీ కుటుంబ సభ్యుల వినతి**





**జనగామ నవభూమి ప్రతినిధి మే 16 :**గురువారం రాత్రి ఆకస్మిక వర్షం గాలుల భీభత్సవంతో ధర్దేపల్లి గ్రామం,పాలకుర్తి మండలం, జనగామ జిల్లా ఎస్సీ మాదిగ కుటుంబానికి చెంది కూలీ పని చేస్తూ బ్రతుకుతున్నామని ఇంటిపై నుంచి రేకులు కొట్టుకు పోవడంతో ఇల్లు చి%శీ%దరవందరంగా మారిపో యిందని బాధితులైన భార్య భర్తలుజలగం.సోమయ్య,అలివేళలతో పాటు ఇద్దరు కూతుళ్లు. శ్యామల, మరియాలుగొడుమంటూ విలపిస్తూ శుక్రవారం తెలిపారు.జీవించి బ్రతికిఉండడానికి ఇంటిపై నీడలేక రాత్రంతా కూనుకుపై నిద్ర లేక తెల్లవారంతా ఉక్కిరిబిక్కిరితో ఎక్షణాన మళ్ళీ ఏమతుంతోనని భయంతో బ్రతుకాల్సిన పరిస్థితి వచ్చిందని బాధితులు తెలిపారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,హౌసింగ్ పిడి మాతృ నాయక్, అధికారులు,పాలకుర్తి మండల తహాశీల్దార్ నాగేశ్వరాచారి,ఆర్.ఐ.రాకేష్లు మాయొక్క కుటుంబాన్ని ఆర్థిక సహకారం అందించిఇల్లును మంజూరు చేయగలరని ప్రాధేయ పడుతున్నారు. బాధితుడు సెల్ నెంబర్ 998914855.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**మహాముత్తారం మే17 నవభూమి:** మహాముత్తారం మండలం కేంద్రంలో పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సోమా శాంత కుమార్, మాజీ జెడ్పిటిసి సభ్యులు మందల రాజిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు మార్క రాము గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీపతి సురేష్, బీఆర్ఎస్ నాయకులు రాధారపు స్వామి,అనిల్ రెడ్డి, రత్నం బక్కయ్య, ప్రశాంత్ రెడ్డి, కొయ్యల రమేష్, లింగమల్ల రాజయ్య, అట్టెం రమేష్, పంగ సంపత్, బుర్రి చిన్న నర్సయ్య, బండి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### చివరి గింజ వరకు

# మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

◆ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి ◆ హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలి ◆ ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్‌తో సమీక్షించిన మంత్రి



**జనగామ నవభూమి ప్రతినిధి మే 16 :**యాసంగి సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యం చివరిగింజ వరకు మద్దతుధరను చెల్లించి కొనుగోలుచేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి అన్నారు.శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్రప్రధానకార్యదర్శి కే. రామకృష్ణారావు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్. చౌహాన్లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈనేపథ్యంలో జనగామ జిల్లా సమీకృతకలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈదృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో రికార్డుస్థాయిలో57లక్షలఎకరాల్లో వరిపంట సాగుజరిగిందని, ప్రభుత్వందాదాపు 17వేలకోట్ల ఖర్చుచేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తుందని వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ రూ.500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓపీఎంఎస్ లో నమోదుచేసిన 48గంటల్లోనేరైతులఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు.రానున్న 15 రోజులు ఎంతోకీలకమని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలవద్ద హమాలీలు,రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ లను సరిపడా అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్లు, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాల్లో అవసరమైతే ఇంటర్మీడియరీ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు.అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలన్నారు.రైతులసంక్షేమాన్ని దృష్టిలోఉంచుకొని తడిచినధాన్యాన్నికూడా కొనుగోలు చేయాలని మంత్రి, జిల్లాలోని



కలెక్టర్లకు సూచించారు.జనవరి 26, 2025 తరువాత రాష్ట్రంలో నూతనంగా1,57,467 రేషన్కార్డులను పంపిణీచేశామని,వీటిద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు.మీ-సేవా, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి వెల్లడించారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలి మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా యాసంగిపంట కొనుగోలు ప్రక్రియపూర్తిచేయాలని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిత్యం కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించా లన్నారు.తదనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ,. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49.53లక్షల మెట్రిక్టన్నుల ధాన్యంకొనుగోలు చేసి రూ.8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామన్నారు.ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్తపడాలన్నారు.గతఆరునెలలకాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన నకిలీలను, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధకారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96వేల 240 రేషన్కార్డుల పరిధిలో లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణతో వివరాలు సమర్పించాలి అని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో సమావేశంలో డీఎం సీఎస్ హాతీ రాం, డీసీఎస్ఓ సరస్వతి, డీఎంఓ నరేందర్, డీఏఓ రామారావు నాయక్, డీసీఓరాజేందర్ రెడ్డి, ఇతరసంబంధితఅధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

# చెంచుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

◆ **ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి,మే 15,నవభూమిన్యూస్ కల్వకుర్తిప్రతినిధి:-** చెంచుల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగానే ఇందిరా సౌర గిరి జల వికాసం పథకానికి రూ"12,600 కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా గిరిజనుల పోడు భూములు సాగుకు చేయూత నివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తుందని అన్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాజు యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ నిరుద్యోగులకు 6000 కోట్లు కేటాయించిందని అన్నారు. యువతను బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల స్వయం ఉపాధి పథకం అందగా యువత ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజు యువ వికాసం ద్వారా లబ్ధిదారులకు 4 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని



తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు జూన్ రెండున ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామని తెలిపారు. సిబిల్ స్కోర్ తో ఎలాంటి సంబంధం లేకుండా పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వరి వేస్తే ఉరే అన్న మాటలను మరోసారి గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాలుకు 500 బోనస్ అందిస్తూ రైతే రాజు నినాదంతో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, నాయకులు బృంగి ఆనంద్, భూపతి రెడ్డి, జిల్లెల్ల రాములు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దామోదర్ గౌడ్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### పశువుల రవాణాలో నిబంధనలను

# ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

◆ అక్రమ రవాణా నియంత్రణకు ఏడు జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు పోస్టులు ఏర్పాటు ◆ పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, క్రైం, నవభూమి, మే16:** పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పనిచేస్తారన్నారు. పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ఈ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు.పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే,



అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మత పెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.లిసరిహద్దు చెక్ పోస్టుల వివరాలు..పాలడుగు (వైరా) భస్వాపూరం క్రాస్ రోడ్డు (కొణిజర్ల )హనుమాన్ తండా (కల్లూరు )వెంకటగిరి క్రాస్ రోడ్డు (ఖమ్మం రూరల్) సుబ్లేడ్ క్రాస్ రోడ్డు (తిరుమలాయపాలెం ) పాలేరు సింగరేణిపల్లి ప్లాజా (కూసుమంచి )వల్లభి (ముదిగొండ ).

## వేసవి శిబిరంలో చిత్ర కళా పోటీలు

**అశ్వారావుపేట టౌన్ మే 16 నవభూమి:** అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణాశిబిరంలో విద్యార్థులకు చిత్రకళాపోటీలు నిర్వహించారు. పెన్సిల్ ఆర్ట్, కలర్ ఆర్ట్ విభాగంలో ఈ పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శిబిరం ముగింపు ఉత్సవంలో బహుమతులను అందించనున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఇ టి



రాజు, సిఆర్పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు,

## పట్టణానికి స్వాగతతోరణం వేగవంతంగా సాగుతున్న పలు అభివృద్ధి పనులు

**సుందరీకరణ పనులను కలెక్టర్ పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 16 :**పట్టణకేంద్రంలోని హన్మకొండ బైపాస్రోడ్డులో స్వాగతతోరణంపై ఏర్పాటుపనులు అలాగే హైదరాబాదు రోడ్డు, పెంబర్తి బైపాస్లో జంక్షన్ అభివృద్ధి పనులు బతుకమ్మకుంట సుందరీ కరణ పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్తో కలిసి జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం సందర్శించి, పర్యవేక్షించారు.ఈసందర్భంగా ఆయా పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, సంబంధిత వివరాలపై ఆరాతీసి మున్సిపల్ అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ పనులను మరింత వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఆదే శించారు.ఈపర్యవేక్షణలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ మహిపాల్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూపై అవగాహన ర్యాలీ

**ఏడిస్ ఈజిప్టి దోమ కుట్టడం వల్ల డెంగ్యూ వ్యాప్తి చెందుతుంది**

**కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక**




**కాటారం,మే 16 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజున డాక్టర్.మౌనిక ఆద్వర్యంలో డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ తీసి డెంగ్యూ వ్యాధి పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా డాక్టర్.మౌనిక మాట్లాడుతూ..డెంగ్యూ వ్యాధి అనేది ఏడిస్ ఈజిప్టి అనే దోమ కుట్టడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని,సరైన సమయంలో చికిత్స చేయించకపోతే వ్యాధి సోకిన యాభై మందిలో ఒకరు మరణించే ప్రమాదం ఉందని తెలిపారు.ఈ డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయంటే తీవ్రమైన జ్వరం,శరీరం పై ఎర్రటి దద్దుర్లు,చర్మం ద్వారా రక్తస్రావం,తీవ్రమైన తలనొప్పి,కండరాలు,కీళ్ళ నొప్పులు,ఆకలి మంద గించటం ఉంటుందని సూచించారు.ఒక్కోసారి శరీరంలో రక్తస్రావం వలన ప్రాణాలకు ముప్పు రావచ్చని పేర్కొన్నారు.డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లయితే దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెల్లి వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండాలంటే దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కనీసం వారానికి ఒకసారైనా ఇంటి పరిసరాలు శుభ్రం చేసుకోవాలని తెలియజేసారు.ఈ కార్య క్రమంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక,డాక్టర్.హారిక,స్టాఫ్ నర్స్ కృపావరం,ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత,హెల్త్ అసిస్టెంట్ టి.సమ్మయ్య,హెల్త్ సూపర్ వైజర్ పద్మావతి, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 16:**తెలంగాణ ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మైనారిటీ గురుకులాల్లో అడ్మిషన్ల ప్రవేశానికి సంబంధించిన పోస్టర్ని కలెక్టరెట్ ఛాంబర్లో శుక్రవారం కలెక్టర్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగామ, స్టేషన్ఘన్పూర్ పాఠశాలలో పది ఫలితాల్లో100శాతం ఫలితాలు సాధించడం పట్ల హర్షంవ్యక్తం చేశారు .జిల్లాలోని మైనార్టీ లందరూ నాణ్యమైన విద్య కోసం మైనార్టీ విద్యాసంస్థలల్లో అడ్మిషన్ పొందాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విక్రమ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ కే. కుమార్ స్వామి , కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ బాబు, స్టేషన్ఘన్పూర్ ప్రిన్సిపల్ మాధవిలతలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడి గేద మృతి



**మంగపేట, మే 16(నవ భూమి):** విద్యుత్ ఘాతంతో పాడి గేద మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం మండలంలోని కమలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు కోరి కొప్పుల శంకర్ గౌడ్ తెలిపిన వివరాల మేరకు తన కుటుంబానికి జీవనోపాధిగా ఉన్న పాడి గేదెను మేత కోసం గురువారం ఉదయం వదలగా సాయంత్రం అయిన ఇంటికి రాలేదని శుక్రవారం ఉదయం గేద కోసం వెతుకుతుండగా కమలాపురం శివారులోని ఆర్ఎంసి పాఠశాలకు ఎదురుగా ఉన్న పంట పొలాలలోని విద్యుత్ స్తంభానికి తాకి గేద మృతి చెంది ఉండటాన్ని గమనించినట్లు శంకర్ తెలిపాడు. స్తంభానికి ఉన్న విద్యుత్ వైర్లు లూజ్ కాంటాక్ట్ లో ఉండి స్తంభానికి విద్యుత్ ప్రసరణ జరిగి గేద మృతి చెందినట్లు బాధితుడు వెల్లడించాడు. తన కుటుంబానికి జీవనోపాధిగా ఉన్న పాడిగేద మృతితో సుమారు 60 వేల రూపాయల నష్టం జరిగినట్లు వెల్లడించాడు. ఈ విషయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని శంకర్ కోరారు.

# ఆర్టిఐ గ్రామసభలపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

**జనగామ నవభూమి ప్రతినిధి మే 16 :**భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు, ప్రజాఫిర్యాదుల విభాగండి ఎఆర్పిజిసిబ్బంది, పెన్షన్ల మంత్రిత్వశాఖ సహకారంతో,డా.మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు సమాచారహక్కు గ్రామ సభ సామర్థ్య నిర్మాణంపై కేంద్ర సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ప%శీ% చాయతీ రాజ్ గ్రామీణ అభి వృద్ధిశాఖ భాగస్వామ్యంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 35మంది పంచాయతీక ార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా..గ్రామపంచాయతీస్థాయిలో పార దర్శకతను ప్రోత్సహించడం, సమాచారహక్కుచట్టం2005, పంచాయతీకార్యదర్శిల పాత్ర, గ్రామసభ సమాచార హక్కు వంటి అంశాలపై నిపుణులు అవగాహనకల్పించారు.అలాగే, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామసభ నిర్వహణలో పంచాయతీకార్యదర్శి పాత్ర , వివిధ శాఖలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించారు.పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు, సవాళ్లపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో డీపీవో స్వరూప ఎస్బిఎం, డీసీకర్ణాకర్,ఎంపీవో ప్రకాశ్ ట్రైనర్లు



జిల్లాకు చెందిన35మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 16 :**జిల్లాలోని గానుగుపహాడ్, అడవికేశ్వాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో పీఏసీఎస్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్నధాన్యంకొనుగోలు కేంద్రాలను జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కాంటా కొరకు బస్తాలలో ధాన్యాన్ని నింపుతున్న తీరును, ధాన్యం కొనుగోలు రిజిస్టర్లను తనిఖీతో ఓపీఎంఎస్లో నమోదు చేసే రైతుల ధాన్యం కొనుగోళ్ల వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఎప్పటికప్పుడు కొనుగోళ్ల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, వాటిని సరైన విధంగా నిర్వ హించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు.అదే విధంగా ధాన్యాన్ని కేంద్రంలో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకుండా, తేమ శాతం రాగానే తూకం వేసి మిల్లులకు తరలించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సజావుగా నిర్వహించాలని, ధాన్యం కొనుగోళ్లలో అవకతవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని, కాంటాలో తేడాలు రావొద్దని, ఎటువంటి అలసత్వం వహించరాదని, తాడిపత్రిలు, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలనిసూచించారు.ఈపరిశీలనలో అదనపుకలెక్టర్ వెంట డీఎంసీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీసీఓ రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త డాంబర్ రోడ్డుపై గుంతలు

# భయాందోళనలో వాహనదారులు

**అన్నపురెడ్డిపల్లి మే 16 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామంలో ఆశ్చర్యకరమైన ఘటన చోటు చేసుకుంది. వాహనాలు ఎదురెదురుగా గుద్దుకోవచ్చు, వెనుక నుంచి గుద్దుకోవచ్చు, అదుపుతప్పి కింద పడొచ్చు. కానీ అబ్బుగూడెం నుంచి సీతయ్యగూడెం మధ్యలో ఇటీవలే ఆర్ అండ్ బి శాఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రమాదాలు అరికట్టాలన్న లక్ష్యంతో అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం వెళ్లడానికి అబ్బుగూడెం నుంచి వెళ్లాల్సిన రహదారిని ఇటీవలే రోడ్డు పనులు ముగించి మామా అనిపించుకున్నారు. రోడ్డు మరమ్మత్తులు జరిగి మాసం రోజులు కూడా కాకముందే ఎన్నో ప్రమాదాలు జరిగాయి. ఓ కుంగిన సిమెంటు తూరలు సమీపంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎందుకు కుంగాయి అని ప్రశ్నించే వారు లేక అధికారులు ఇష్టరాజ్యమైనట్లు మనకి స్పష్టంగా అర్థమవుతుంది అంటూ స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలే గురువారం దమ్మపేట మండలం మొండివర్రె గ్రామానికి చెందిన ఓ దంపతులు ఓ శుభకార్య నిమిత్తం చంద్రుగొండ మండల కేంద్రానికి వెళు తున్న క్రమంలో నూతనంగా రోడ్డు పనులు చేపట్టారు, ఎలాంటి గోతులు గతుకులు ఉండవు అన్న ధీమాతో సంతోషంగా శుభకార్యానికి వెళుతున్న దంపతులకు పెద్ద చిక్కు ప్రశ్న ఎదురయింది. శుభకార్యానికి వెళ్లాల్సిన దంపతులు ఆసుపత్రికి గడప తొక్కారు. ఇటీవలే జిల్లా కేంద్రానికి నిర్ణీత సమయంలో ప్రయాణికులు చేరుకోవాలన్న క్షణకారపునీతో మొదలుపెట్టిన రోడ్డు పనులు ప్రయాణికుల నిరుత్సాహ పరుచుతుందని ఆందోళన చెందుతున్నారు. రోడ్డుకి అడుగుభాగాన వర్షాకాలంలో నీళ్లు రోడ్డు దాటడానికి కింద ఏర్పాటు చేసిన సిమెంటు తూరలు వేసి ప్రభుత్వ






నిబంధనల ప్రకారం వాటిని గట్టిపరచకుండానే పైన తారు రోడ్డు వేయటంపై మట్టి సిమెంట్ తురలు కుంగి రోడ్డు అంధకార్యంగా ఏర్పడింది. ఈ చోట అవగాహన లేని వాహనదారులు ఏదో రూపంలో ప్రమాదం బారిన పడుతున్నారు. మొండివర్రె కు చెందిన దంపతులు శు భకార్యం విషయం దేవుడు ఎరుగు, ఆసుపత్రిలో బిల్లు మాత్రం అరుసడంత ఆయన తీరుగా బాధితులు చెప్పుకొస్తున్నారు. ఇంతటి నిర్లక్ష్య ధోరణికి శరణ గీతం పాడిన అధికారులు మాత్రం మాసాలు నడుస్తున్న వేసిన రోడ్లను పరిశీలన చేసిన దాఖలాలే లేక కొందరు అవగాహన లేని సంహాయించబడిన కాంట్రాక్టర్లకు రోడ్లో పనులు అప్పగిస్తూ చేతులు దులుపుకుంటున్నవైనా ప్రత్యక్షంగా మొండివెర్ర గ్రామం దంపతులకు జరిగిన ప్రమాదంతో వెలుగులోకి వచ్చింది. ఈరోజు నష్టపోయిన దంపతులకు నష్టపరిహారం ఎవరు అందిస్తారు తెలవాల్సింది. రోడ్డు పనులు అధికారులు పరిశీలన చేసి కుంగిన తూరలు వద్ద అధికారికంగా కాంట్రాక్టర్ దాహరణకు అప్పగించి ప్రభుత్వ నిబంధనలను ప్రకారం సరిచేయాలని స్థానికులు గ్రామస్తులు కోరుతున్నారు.

## మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావులను మర్యాదపూర్వకంగా కలిసిన

**మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్**



**కల్వకుర్తి,మే 16,నవభూమిన్యూస్ కల్వకుర్తి:**–హైదరాబాదులోని మాజీ మంత్రిహరీష్ రావు నివాసంలో మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు లను మర్యాదపూర్వకంగా కలిసి కల్వకుర్తి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మరియు కార్యకర్తలకు అండగా ఉండడం కోసం చేయాల్సిన కార్యక్రమాలను గురించి మాజీ మంత్రులతో సమాలోచన చేయడం జరిగింది.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరమునర పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పైన పోరాటం చేయాలని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల వెంకటేష్ కి కేటీఆర్ మరియు హరీష్ రావుసూచించడం జరిగింది.

## మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని బిజెపి ధర్నా



**మిర్యాలగూడ నవభూమి మే 17:–** మిర్యాలగూడ పట్టణంలో సమస్యలు పరిష్కరించనీ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ బిజెపి నాయకులు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పరిశోధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో విపరీత అవినీతికి పాల్పడుతున్నాడని, పట్టణాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీకి వెళ్ళితే అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, ఒన్ టౌన్ బిజెపి అధ్యక్ష, కార్యదర్శులు బంటు గిరి, కంగరీ వెంకటరమణ, మూల రాజిరెడ్డి, బంటు యాదగిరి, మండల సోములు, నాగరాజు, రవి, రమేశ్, అశోక్,శ్రీను పాల్గొన్నారు.

## పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలి

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూపెల్లి రాజు డిమాండ్**



**కాటారం,మే 16 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాల కు గురువారం రోజున సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్కర స్నానం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి,సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతున్న సభలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అనుచరులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు.ఎంపీ ని పుష్కరాలకు ఆహ్వానించలేదని, ఫ్లెక్సీలలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటోలు పెట్ట లేదని సిఎం సభలో ఆందోళనకు దిగారు.పోలీసు లు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సంధర్భంగా కాటారంలో శుక్ర వారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూపెల్లి రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాట్లాడుతున్న సభలో గడ్డం వంశీ కృష్ణ అనుచరులు ఆందోళన కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీకి భంగం కలిగించారని,పార్టీ పరంగా వారిపై కఠిన చర్యలు తీసు కొవాలని డిమాండ్ చేశారు.ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అండ దండ లతో పెద్దపల్లి ఎంపీ గా గెలుపొంది స్వంత పార్టీ పై ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఇలా ఆందోళనలు చేయించడం సరైన పద్ధతి కాదని,పద్ధతులు మార్చుకోకపోతే ప్రజలు తగు గుణపాఠం చెబుతారని,ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నాడు.

## సిపిఎం నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను

# జయప్రదం చేయండి

◆ **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న**



**పాలకుర్తి నవభూమి మే 16 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో ఈ నెల 22,23 తేదీలలో రెండు రోజులపాటు జరిగే, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదార్ సిపిఎం శిక్షణ తరగతుల కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..దేశంలో దోపిడి వ్యవస్థ పోవాలని దోపిడీ పీడనలేని సోషలిస్టు వ్యవస్థ రావాలని ప్రజలను చైతన్యం చేసేందుకు సిపిఎం కృషి చేస్తుందన్నారు.అసంఘటిత కార్మికులను ఆదుకునే విధంగా విధానాలు రూపొందించాలని,ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని,దళితులు, గిరిజనులు, ఆదివాసులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని,రాష్ట్రాల హక్కులు కాపాడాలని సిపిఎం ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా సాధించుకున్న భూములను ప్రాజెక్టుల పేరుతో అభివృద్ధి పేరుతో పేదల భూములు లాకుంటుందని సాధించుకున్న ప్రజాస్వామ్యాన్ని హరించి రాష్ట్రాల హక్కులు కాలరాస్తూ దళితులు గిరిజనుల ఆదివాసులపై దాడులు చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పెన్షన్స్ ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు విద్య వైద్యరంగ సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమీ అమలు కావడం లేదని,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు.ఎండిన పంట పొలాలకు వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. భవిష్యత్తులో పోరాటాలకు కార్యకర్తలని చైతన్యం చేయటానికి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంతం సాయిలు, జక్కుల శోభన్ బాబు, జక్కుల రాజు, జావాజీ అబ్బ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం



**మహాముత్తారం మే16 నవభూమి:** మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోలారం గ్రామంలో శ్రీలక్ష్మి, భూలక్ష్మి సహిత గ్రామ నాభిశీల పోచమ్మ అమ్మవారు, పోతరాజు మరియు ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని 17 నుండి 18 వ తారీకు వరకు ఊరు కొలుపు కార్యక్రమం నిర్వహించబడునని గ్రామస్తులు తెలియజేశారు.

## చరిత్ర బోధనలతో జాతి నిర్మాణం జరుగాలి

**తెలంగాణ చరిత్ర మహోజ్వలమైంది**

**సదానందం గౌడు,చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

**కల్వకుర్తి,మే 16,నవభూమిన్యూస్ కల్వకుర్తి:–**నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీహెచ్ఎస్ తాడూరు హైస్కూల్లో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సోషల్ స్టడీస్ టీచర్లకు ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ హిస్టరీ ఫ్యాకల్టీ సబ్జెక్ట్ ఎక్పర్ట్ సదానందం గౌడు చరిత్ర సబ్జెక్ట్ బోధనలో మెలకువలు, నైపుణ్యాలను గురించి వివరించారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని140 మంది సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు ఈ ట్రైనింగ్ క్యాంపుకు హాజరయ్యారు.చరిత్ర అంటే ఏమిటి?చరిత్ర ఎందుకు అవసరము? చరిత్ర వల్ల ఏవిధంగా ఉద్యోగాలు సంపాదించవచ్చు? ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటానికి చరిత్ర ఏలా ఉపయోగ పడుతుంది. చరిత్ర వల్ల కలిగే ప్రయోజనాలు , సివిల్ సర్వీస్ ఓరియంట్ లో చరిత్రను ఏవిధంగా బోధించాలి ఇలా అనేక విషయాలను సదానందం గౌడు వివరించారు.భారతదేశ చరిత్ర,తెలంగాణ ఉద్యమ చరిత్ర పోరాట ఘట్టాలు రచ్చబండ బహిష్కరణ, సహాయ నిరాకరణ ఉద్యమం,సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్,సడక్ బంద్,సంసద్ యాత్ర మరియు ప్రపంచ చరిత్రలో ప్రధానంగా 7 నాగరికతలు,7 విప్లవాలు,3 ఏకీకరణలు,2 ప్రపంచ యుద్ధాలు ,10 మంది నియంత పాలకులు ,2 శాంతి సంస్థలు గురించి వివరించిన తీరు చక్కగా ఉందని ట్రైనింగ్ టీచర్లు వెంకటయ్య,కృష్ణయ్య గౌడు,శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం సదానందం గౌడుకుశాలువా కప్పి డీఈవో రమేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడూరు మండల విద్యాధికారి, తాడూరు హై స్కూల్ ప్రధాన చార్యులు,140 మంది సోషల్ స్టడీస్ టీచర్స్ మొదలగు వారు పాల్గొన్నారు.



# అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదు



**మక్తల్–నవభూమి:** నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల ప్రా జెక్టు కోసం మక్తల్, నారాయణపేట ప్రజలకు అన్యాయం చేస్తామంటే సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డిని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం మక్తల్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిట్టెం మాట్లాడారు. భూత్పూర్ రిజర్వాయర్ నుంచి కొడంగల్ నియోజకవర్గానికి నీటిని ఏ విధంగా తీసుకెళ్తారో రేవంత్‌రెడ్డి బహిరంగంగా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్థమయ్యేలా వివరించాలన్నారు. భూత్పూర్ రిజర్వాయర్ 1.3 టీఎంసీల సామర్థ్యం ఉండగా, 90కిలోమీటర్ల పైపులైన్ ద్వారా కొడంగల్‌కు ఒక టీఎంసీ నీటిని ఏ విధంగా తీసుకెళ్తారో చెప్పాలన్నారు.డీ పీవో రిపోర్టు, ఫారెస్ట్ క్లియరెన్స్, భూ సేకరణ, కృష్ణ బోర్డు నుంచి అనుమతులు లేకుండా ప్రాజెక్టు ఏ విధంగా చేపడుతారని ప్రశ్నించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ టెండర్లు దకించుకున్న విషయం రాష్ట్రమంతా తెలుసని, ప్రాజెక్టు పనులు ప్రారంభం కాకముందే పైపుల నిర్మాణం చేపట్టామంటూ రూ.100కోట్ల బిల్లు ఎలా పెట్టుకుంటారని ప్రశ్నించారు. భూసేకరణ కోసం అధికారులు పోలీస్ బలగాలను తీసుకెళ్లి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డా రు.రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లిస్తే తప్పా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించబోమని హెచ్చరించారు. నారాయణపేట–కొడంగల్ ప్రాజెక్టు వల్ల మక్తల్ ని యోజకవర్గంలోని నర్వ, అమరచింత, ఆత్మకూరు మండలాలకు సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతాయని, భూ త్పూర్ రిజర్వాయర్‌లో చుక నీరు లేకుండా కొడంగల్ నియోజకవర్గానికి నీటిని ఎలా తరలిస్తారో సీఎం చెప్పాలని డిమాండ్ చేశారు.చిన్న గోప్లాపూర్ పంప్‌హౌస్ వద్ద నీటిని ఎత్తిపోసేందుకు మూడు మోటర్లను అమర్చడం జరిగిందని, దివంగత చిట్టెం నర్సిరెడ్డి ముందుచూపుతో స్టేజ్–1 పంప్‌హౌస్‌లో స్టాండ్ బై పంప్ అమర్చి భవిష్యత్‌లో మోటర్ల రిపేరుకు ఇబ్బంది లేకుండా నీటిని పంపించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. రిజర్వాయర్లపై ఎలాంటి అవగాహన లే ని సీఎం, ఎమ్మెల్యేలు నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపడుతామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొడంగల్‌కు నీటిని తీసుకెళ్లే ముందు మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు ఏవిధంగా సాగునీళ్లు ఇస్తారో ప్రజలకు చెప్పాలన్నారు.కొడంగల్ నియోజకవర్గానికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలనుకుంటే పకనే ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలే తప్పా మక్తల్ నియోజకవర్గం నుంచి నీటిని ఎలా తీసుకెళ్లే ప్ర యత్నం చేస్తారని మండిపడ్డారు. నారాయణపేట, మక్తల్‌కు అన్యాయం చేయాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గుప్తా, మాజీ జెడ్పీటీసీలు అరవింద్, అశోక్‌గౌడ్, నర్వ మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, మార్కెట్ క మిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు చిన్న హ న్మంతు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రాములు, మొగుల ప్ప, నాయకులు అన్వర్ హుస్సేన్, గాల్‌రెడ్డి, శంకర్, నర్సింహారెడ్డి, కృష్ణ, మన్నన్, సాగర్, శివారెడ్డి, అశోక్‌గౌడ్, బా లప్ప తదితరులు పాల్గొన్నారు.

## డీఐసీఎస్సీ పైలట్ ప్రాజెక్ట్‌గా ఖమ్మం జిల్లా ఎంపిక



**ఖమ్మంనగరం, నవభూమి, మే16:** దేశవ్యాప్తంగా 10 జిల్లాల్లో ప్రారంభమైన డీఐసీఎస్సీ ప్రాజెక్ట్‌లో ఖమ్మం జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 137 మంది ఎస్ హెచ్ జీ (స్వయం సహాయక సంఘాల) మహిళలు ఎంపికయ్యారు. ఎస్ఈఆర్పీ మరియు సీఎస్సీ కలిసి, ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు మోడల్ సీఎస్సీ కేంద్రాలు స్థాపించేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ కేంద్రాలు రాజీవ్ యువ వికాసం మరియు డీఐసీఎస్సీ ద్వారా మంజూరవుతాయి. ఈ కార్యక్రమంలో 70 మంది మహిళలు ఆర్ఎస్ఈటీఐ సంస్థలో వ్యాపార శిక్షణ పొందారు. పీడీ డీఆర్ డీఏ సన్యాసయ్య ప్రాజెక్ట్ నుంచి వచ్చిన సభ్యులు మహిళలతో శుక్రవారం మాట్లాడి,వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఐడీఓసీ కార్యాలయాన్ని సందర్శించి, ఢీఆర్డీఓ కు కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న మహిళలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీసుకుంటున్న మంచి కార్యక్రమాలకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐసీఎస్సీ రాష్ట్ర ఇంచార్జి హరికృష్ణ కుమార్, సీఎస్సీ జిల్లా కోఆర్డినేటర్ ఫయాజ్, జిల్లా మేనేజర్ సురేష్, ఆర్ఎస్ఈటీఐ సిబ్బంది, మరియు ఎస్ హెచ్ జీ మహిళలు పాల్గొన్నారు.



# పడిగాపులు కాస్తున్నా పట్టించుకోరా?

**జడ్చర్ల- నవభూమి, :** జడ్చర్ల మండలం గంగాపూర్ రోడ్డులోని పత్తి మార్కెట్ యార్డులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని రైతులు గురువారం జడ్చర్ల–కల్వకర్తి 167వ జాతీయర హదారిపైకి వచ్చి రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యాన్ని తీసుకొచ్చి 15రోజులు గడుస్తున్నా ఇప్పటి వ రకు కొనుగోలు చేయడం లేదని, చెత్త, తేమశాతం పేరుతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.ప్రతిరోజూ ధాన్యాన్ని ఆరబెట్టడం, సాయంత్రం కుప్పవేయడమే సరిపోతుందన్నారు. అకాల వర్షాలకు తడిసి తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తీసుకెళ్తే కిలో నుంచి రెండు కిలోలు తరుగుతీస్తున్నారని, ఇదేమి అన్యాయమని ప్రశ్నిస్తే మిల్లర్లు లారీల్లో నుంచి ధాన్యాన్ని దించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు రోడ్డుపై నుంచి కదిలేదిలేదని భీష్మించుకుని కూర్చోవడంతో ప్రధాన రహదారికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.



విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎస్సై జయప్రసాద్ ధర్నా వద్దకు చేరుకొని అధికారులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపడుతామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్
శనివారం
17,ఏప్రిల్ 2025

# పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలి



**గార్ల, నవభూమి,మే 16:** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో గ్రూపులకు అతీతంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ పరిశీలకులు రవళి రెడ్డి, పోట్ల నాగేశ్వరరావు కోరారు. గార్ల సమీపంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన పార్టీ సంస్థాగత నిర్మాణంపై జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని కోరి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో బృహత్తరమైన పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తుందని, గత బి ఆర్ ఎస్ పార్టీ దివాళా కోరు విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందన్నారు. దేశానికి సుస్థిరమైన పాలన అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని, దేశ ప్రధానిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలనే ఏకైక లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అవకాశ విధానాలు, నియంతృత్వ పోకడలతో పాలన సాగించే పార్టీలను నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దిగజార్చే వారి పట్ల పార్టీ అధిష్టానం కఠినంగా వ్యవహరిస్తుందని, ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రా రెడ్డి, గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, భూక్యా నాగేశ్వరరావు, మాలోతు వెంకట్ లాల్, జలీల్, కృష్ణ గౌడ్, గంగా వత్ రాం సింగ్, శంషాద్ బేగం, యువజన కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు అందనాల రాజీవ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు అందని ద్రాక్షలాగా అంబేద్కర్ అభయహస్తం

### ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ



**భూపాలపల్లి/మహాముత్తారం మే16 నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన అంబేద్కర్ అభయహస్తం పథకం దళితులకు అందని ద్రాక్షలాగా ఉందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ఓట్లు దండుకున్నారని, ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు ఐనా పథకం ప్రారంభించడం లేదని, ముఖ్యమంత్రి కూడా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. 12 లక్షల రూపాయలుతో స్థిర పడుదామనుకున్న దళితుల ఆశలు ఆదిలోనే అడియాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అంబేద్కర్ అభయహస్తం అందిస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే కాలంలో దళితులు అందరు ఏకమై తగిన రీతిలో బుద్ధి చెపుతారని ఎలుకటి రాజయ్య అన్నారు.

# సిపిఎం నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న



**పాలకుర్తి నవభూమి మే 16 :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో ఈ నెల 22,23 తేదీలలో రెండు రోజులపాటు జరిగే, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదార్సిపిఎం శిక్షణ తరగతుల కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..దేశంలో దోపిడి వ్యవస్థ పోవాలని దోపిడీ పీడనలేని సోషలిస్టు వ్యవస్థ రావాలని ప్రజలను చైతన్యం చేసేందుకు సిపిఎం కృషి చేస్తుందన్నారు.అసంఘటిత కార్మికులను ఆదుకునే విధంగా విధానాలు రూపొందించాలని,ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని,దళితులు, గిరిజనులు, ఆదివాసులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని,రాష్ట్రాల హక్కులు కాపాడాలని సిపిఎం ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా సాధించుకున్న భూములను ప్రాజెక్టుల పేరుతో అభివృద్ధి పేరుతో పేదల భూములు లాకుంటుందని సాధించుకున్న ప్రజాస్వామ్యాన్ని హరించి రాష్ట్రాల హక్కులు కాలరాస్తూ దళితులు గిరిజనుల ఆదివాసులపై దాడులు చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పెన్షన్స్ ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు విద్య వైద్యరంగ సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమీ అమలు కావడం లేదని,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు.ఎండిన పంట పొలాలకు వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. భవిష్యత్తులో పోరాటాలకు కార్యకర్తలని చైతన్యం చేయటానికి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంతం సాయిలు, జక్కుల శోభన్ బాబు, జక్కుల రాజు, జావాజీ అబ్బ సాయిలు తదితరులు పాల్గొన్నారు.


# హనుమయ్యకు ప్రత్యేక పూజలు

### భజనలతో హోరెత్తించిన అంజన్న మాలదారులు



**ఖమ్మం, నవభూమి మే 16:** శ్రీరామ భక్తుడు, రామదూత ఆంజనేయ స్వామికి ఖమ్మం నగరం ముస్తఫానగర్ లోని అయ్యప్ప ఆర్గానిక్ మిల్క్ నంచర్ల జనార్ధనచారి ఆధ్వర్యంలో శుక్రవారం ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. గురు స్వాములు మధుసూదన్ రావు, బండారు రామకృష్ణలు నిర్వహించిన ప్రత్యేక పూజలలో అంజన్న మాలదారులు తమ భజనలతో హోరెత్తించి వారి భక్తి భావన చాటుకున్నారు. మండుతున్న వేసవికాలంలో సైతం కాళ్లకు చెప్పులు లేకుండా ఆంజనేయ మాల ధరించిన స్వాములు 41 రోజులు దీక్ష వహించి తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో వేంచేసియున్న ప్రముఖ హనుమాన్ దేవాలయాలకు వెళ్లి ఇరుముడులు సమర్పించి మాల ధారణ దీక్ష విరమిస్తారు. రామకృష్ణ గురు స్వామి గత 19 సంవత్సరాలుగా హనుమంతుని మాల ధరించి ఎంతోమంది భక్తులకు మాల ధరింపజేసి ఆంజనేయ స్వామిపై ఆయనకున్న అపార భక్తిని తోటి భక్తులకు తెలియజేస్తూ శ్రీ సీతారామచంద్ర స్వామి పట్ల ఆయనకున్న భక్తిని పలువురుకి తెలియజేయడం విశేషం.

# ముల్కనూరులో డెంగ్యూ ర్యాలీ




**గార్ల, నవభూమి,మే 16:** జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని గార్ల మండలం ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శుక్రవారం ముల్కనూరులో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు పచ్చదనం, పరిశుభ్రత పాటించాలని ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రవి రాథోడ్, డి ఈ ఎం ఓ ప్రసాద్, డి పి ఎం ఓ రాజు, ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి శివ కుమార్, హెచ్ ఈ ఓ శ్రీహరి, సూపర్ వైజర్లు ఇస్మాయిల్ బేగ్, విజయ లక్ష్మి, జ్యోతి, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

### ◆ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ◆ ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ◆ హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు





**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 16:** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటివ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన క్రయ విక్రయాలతో ఏజెంట్ల అవస్థలు



**సూర్యాపేట-నవభూమి:** సూర్యాపేట జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం దారుణంగా పడిపోయింది. ఎప్పుడు ఊపందుకుంటుందో తెలియని పరిస్థితి. జిల్లావ్యాప్తంగా పెద్దసంఖ్యలో రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఉన్నారు. వీరంతా కమీషన్‌తోనే తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. కేవలం పట్టణాల్లోనే కాకుండా మండల కేంద్రాల్లో సైతం భూమి విక్రయించే వారికి, కొనుగోలు దారులకు మధ్యవర్తులుగా ఉం టూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఐదారు నెలల నుంచి వ్యాపారం సాగకపోవడంతో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. ఇతర ఉద్యోగా లు చేయలేక ఖాళీగా ఉండడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి.సూర్యాపేట జిల్లాలో కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి, నేరేడుచర్లలో రియల్ వ్యాపారం కొనసాగుతోంది. అన్నిచోట్ల మందకొడిగా కొనసాగుతుండడంతో ఎక్కువ మందికి ఉపాధి కరువైంది. హైడ్రా హైదరాబాద్‌లో అమలుకావడంతో ఆ ప్రభావం జిల్లావ్యాప్తంగా పడింది. ప్రధానంగా చెరువు కింద భూములు కొనేందుకు జంకుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎసకు అవకాశం ఇచ్చినప్పటికీ కేవలం 30 నుంచి 40 శాతం మంది ఉపయోగించుకున్నారు. అనేక కారణాలతో రియల్ ఎస్టేట్ పడిపోయింది. ?భూముల ధరలు మాత్రం తగ్గలేదు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు మాత్రం భూముల ధరలు తగ్గించి విక్రయిస్తున్నారు.పెరిగిన ధరలు సూర్యాపేట మునిసిపాలిటీలో సూర్యాపేట మండలం రాయినిగూడెం, పిల్లలమర్రి, గాంధీనగర్, కుసుమవారిగూడెం, దాసాయిగూడెం, చివ్వెంల మండలంలోని కుడకుడ, దురాజ్‌పల్లి, ఖా శింపేట, బీబీగూడెం గ్రామాలు విలీనమయ్యాయి. అయితే పెరిగిన ధరలతో ఎక్కడా కూడా సామాన్యు లు భూములు కొనుగోలు చేయలేకపోతున్నారు. సూర్యాపేట సమీపంలో ఐదు కిలోమీటర్ల లోపు ఎక రం భూమి రూ.2 కోట్ల దాకా ధర పలుకుతుండడం తో రియల్టర్లు కూడా ఆసక్తి చూపడంలేదు. ఎకరం స్థలంలో వెంచర్ చేయాలంటే కనీసం 1,200 చదర పు గజాలు రోడ్ల కోసం వదిలిపెట్టాలి. అంతేకాక భూమిలో 10శాతం మునిసిపాలిటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలి. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే భూమి ధరలో 10 శా తం రెవెన్యూ శాఖకు నాలా పన్నుల రూపంలో చెల్లించాలి. ఇవన్నీ అనుమతులు తీసుకున్న తర్వాత వెంచర్లు చేయాల్సి ఉంటుంది. అయితే భూమి య జమానులు అధిక ధరలు చెబుతుండడంతో వెంచ ర్లు చేసే వారు కూడా ముందుకు రావడంలేదు.వ్యాపారం అంతంతే...సూర్యాపేట జిల్లా కేంద్రం అయినప్పటికీ రియల్ ఎస్టేట్ ఊపందుకోలేదు. సూర్యాపేట పట్టణ జనాభా లక్షా 50వేలు దాటింది. సూర్యాపేట మునిసిపాలిటీలో పలు గ్రామాలు విలీనమయ్యాయి. అయితే కనీసం 200 గజాల స్థలం కొనుగోలు చేయాలన్నా సామాన్యుడికి అందుబాటులో ధరలు లేవు. తక్కువలో తక్కువగా గజం రూ.10వేలకు పైగానే పలుకుతుండడంతో సాధారణ పౌరుడు సొంతస్థలం కొనే పరిస్థితి లేకుండాపోయింది. సూర్యాపేట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రతీ రోజూ కనీసం 100 రిజిస్ట్రేటషన్లు జరగాల్సి ఉండగా ప్రస్తుతం 40 నుంచి 50 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరుగుతున్నాయి. గతంలో రోజూ రూ.70 లక్షల ఆదాయం చలాను ద్వారా లభించేది. ప్రస్తుతం రోజూ రూ.20 నుంచి 30 లక్షల ఆదాయం మాత్రమే వస్తోంది. నెలకు సుమారుగా రూ.21 కోట్ల ఆదాయానికి రూ.9 కోట్లు వస్తోంది.ప్రజల్లో హైడ్రా భయం నెలకొంది : పంతంగి వీరస్వామిగౌడ్, రియల్ ఎస్టేట్ ఏజెంట్.హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు జిల్లాపై ప్రభావం చూపుతోంది. ప్రజలు ఏది బఫర్‌జోనో ఏది కాదో తెలియక భూములను కొనుగోలు చేయడంలేదు. రియల్ ఎస్టేట్ చేసే వారు ఫైనాన్స్ తెచ్చి భూములు కొని విక్రయించలేకపోతున్నారు. ఏజెంట్లు ఆదాయం లేక ఇబ్బంది పడుతున్నారు.రిజిస్ట్రేషన్లు తగ్గిన మాట వాస్తవమే : అంబేద్కర్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్, సూర్యాపేట.సూర్యాపేటలో గతంలో ప్రతిరోజూ 100కు పైగా రిజిస్ట్రేషన్లు జరిగేవి. ప్రస్తుతం 40 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరుగుతున్నాయి. ఎందుకు తగ్గాయో కారణం తెలియదు.

# అందాల భామలే అతిథులుగా

**యాదగిరిగుట్ట-నవభూమి:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు ప్రపంచ ముద్దుగుమ్మలు నేడు రానున్నారు. ఇందుకోసం ఆలయంలో ఏర్పాట్లు పూర్తిచేశారు. ఇందుకోసం యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రధాన రహదారి, రింగ్‌రోడ్డు, మూడో ఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి ట్రయల్ రన్ నిర్వహించారు. కొండపైన అతిథి గృహంలోని గదులకు అవసరం మేర రంగులు వేశారు. కొండకింద వైకుంఠద్వారం నుంచి క్షేత్రమంతా రంగురంగుల విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. దీంతో ఇల వైకుంఠపురంగా భావించే యాదగిరికొండ కనువిందు చేస్తోంది. కాగా, ఆలయాన్ని వివిధ రకాల పూలు, మామిడి, అరటి తోరణాలతో తీర్చిదిద్దారు. కొండపైన అతిథి గృహానికి చేరుకొని బ్యాటరీ వాహనంలో అఖండ దీపారాదన వద్దకు చేరుకుంటారు. దీపారాధన అనంతరం అక్కడి నుంచి దేశీయ నృత్యాలు, తెలంగాణ సంప్రదాయ ప్రకారం కోలాటాలతో ఆలయ తూర్పు రాజగోపురం వరకు కళాకారులు స్వాగతం పలుకగా వారు ఆలయం వద్దకు చేరుకునేందుకు ఎర్ర తివాచీ పరచనున్నారు. అక్కడి నుంచి స్వర్ణ దివ్య విమాన రాజగోపురం దర్శించుకొ ని త్రితల రాజగోపురం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి దారిలో క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామిని దర్శించుకొని నేరుగా ధ్వజస్థంభానికి మొక్కులు తీర్చుకుంటారు. అక్కడి నుంచి అంతరాలయంలోని స్వయంభువులను దర్శించుకున్న అనంతరం ఉపాలయాల్లోని ఆండాళ్ల అమ్మవారు, ఆళ్వార్ల ను దర్శించుకుంటారు. గర్భాలయానికి అభిముఖంగా వేద పండితుల వేద ఆశీర్వచనం చేస్తారు. తర్వాత ఆలయ అందాలు, లోపలి ప్రాకార మండపాలు వీక్షిస్తూ పశ్చిమ రాజగోపు రం ద్వారా ఆలయం వెలుపలికి వచ్చి ఉత్తర, తూర్పు దిక్కుల్లో బయటి ప్రాకార మండపాలు, ఏనుగుల విగ్రహాలు, యాలీ పిల్లర్లను తిలకిస్తారు.అనంతరం తిరువీధి నుంచి బ్యాటరీ వాహనాల్లో అతిథి గృహానికి చేరుకొని అక్కడి నుంచి తిరుగుపయణమవుతారు. ఈశాన్య దిక్కు లో ప్రెస్ గ్యాలరీ, బ్రహ్మోత్సవ మండపం వద్ద ఫొటోషూట్ కోసం వేదికను ఏర్పా టు చేశారు. దేవాదాయ శాఖ డైరెక్టర్, ఈవో ఎస్. వెంకట్రావు సరస్వతి పుష్కరాల కోసం కాళేశ్వరంలో ఏర్పాట్లను చేసేందుకు ప్రభుత్వం ఆదేశించగా అందాల భామల పర్యటనను విజయవంతం చేసేందుకు కలెక్టర్ ఎం.హనుమంతరావు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరం మేరకు జిల్లా యంత్రాంగంతో పాటు ఆలయ అధికారులను కూడా పురమాయిస్తున్నారు. నేరుగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూనే జిల్లాలో పర్యటించే సమయంలో వాట్సాప్, ఫోన్ ద్వారా తగు సలహాలు, సూచనలు చేశారు. ప్రపంచ స్థాయిలో అంతర్జాతీయ స్థాయి క్షేత్రంగా యాదగిరిగుట్ట ప్రసిద్ధి చెందేందుకు చొరవ తీసుకున్నారు. అందాల పోటీదారులకు సంస్కృతీ, సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.భద్రత వలయంలో ఆలయంమిస్ వరల్డ్ పోటీదారుల పర్యటన నేపథ్యంలో ఆలయంలో భద్రతను ముమ్మరం చేశా రు. వివిధ దేశాలకు చెందిన సుందరీమణులకు పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# జీఎంలతో సింగరేణి చైర్మన్ బలరాం సమీక్ష




**కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధి:** పర్సనల్ డిపార్ట్మెంట్ జీఎం లతో శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ ఇంటర్నల్ ఎక్స్టర్నల్ నియామకాలు, విధులకు గైర్హాజరీ ఉద్యోగులపై తీసుకునే క్రమశిక్షణాచర్యలు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, కారుణ్య నియమకాలు, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ చెల్లింపులు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, క్వార్టర్స్, ఉద్యోగుల పదోన్నతులు, పారిశ్రామిక సంబంధాలు వంటి అంశాలపై సమీక్షించారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్షం వహించకూడదన్నారు. ముఖ్యంగా విధులకు గైర్హాజరయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెలింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్, సిఎస్ఆర్ విభాగాల పనితీరుపై కూడా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమములో డైరక్టర్(పా), పిపి కే.వెంకటేశ్వర్లు జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్‌సి బెర్నడెట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు, హెచ్ఓడి(ఐఈ) బొజ్జ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలకు తీవ్ర అన్యాయం

### పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశాను

### సముచిత స్థానం కల్పించాలని మంద బాబు విజ్ఞప్తి



**జూలూరుపాడు, మే 16 (నవభూమి ప్రతినిధి)** :కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని అంటిపెట్టుకుని నిస్వార్థంతో పార్టీ గెలుపు కోసం కృషి చేశానని అధికారం వచ్చిన తర్వాత వలస నాయకులు కరివేపాకులా నన్ను ప్రక్కన బెట్టారని ఆ పార్టీ దళిత నాయకుడు మంద బాబు ఆవేదన వ్యక్తంచేశారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సమావేశాలకు ఆహ్వానించకుండా అవమాన పరిచటం బావ్యం కాదని అన్నారు. ఒకే ఒక్కడు గా కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోసిన చరిత్ర తనకుందని అన్నారు.పార్టీ తరుపున పోటీ చేసిన అభ్యర్థుల గెలుపు కోసం నికార్సు గా పని చేసిన తనకు పార్టీలో అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లో లేని పదేళ్లు తాను ముందుండి అనేక కార్యక్రమాలు నిర్వహించానని,అనేకమార్లు నిర్బంధాలకు గురయ్యాయని వాపోయారు.పార్టీ కోసం కష్టపడ్డ తనను గుర్తించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందన్నారు.ఇదే విషయమై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య ను త్వరలో కలసి నిస్వార్థంగా పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలకు పార్టీలో జరుగుతున్న అన్యాయంపై వివరించనున్నట్లు మంద బాబు తెలిపారు.